
# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం । 4 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 6

## పోలీస్ గ్రీవెన్స్‌డేకి 7 పిర్యాధులు



**సూర్యాపేట సెప్టెంబర్ 04 మనం ప్రతినిధిః**

ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 7 పిర్యాధులు అందినట్లు ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పిర్యాధుదారుల నుండి ఆర్జీలను స్వీకరించి మాట్లాడారు. ఆర్జీ దారుల నుండి స్వీకరించిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులు చోరువ తీసుకోవాలని పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉండి భరోసా కల్పించాలని సూచించారు.

# టెట్ పరీక్షను పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలి

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):**
ఈనెల 15 న జరిగే టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ )2023 పరీక్షను పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో ఆయన టెట్ పరీక్ష ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈనెల 15 వ తేదీ శుక్రవారం నాడు మొత్తం 13 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9–30 గంటల నుండి 12.00 వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు పేపర్ 2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పేపర్ 1 సంబంధించి 2976 మంది, పేపర్ 2 సంబంధించి 2822 మంది హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ స్ట్రాంగ్ రూమ్, రూట్ ఆఫీసర్ల వెంట పరీక్ష మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లకు, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి 144 సెక్షన్ అమలు చేయాలని, అలాగే పరీక్షా సమయంలో జీరాక్సు కేంద్రాలను మూసివేయాలని, విద్యుత్ శాఖ పరీక్ష రోజున అన్ని పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య సిబ్బందితో ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, ఆర్టీసి సిబ్బంది పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు విద్యార్థులకు బస్సుల సౌకర్యం కల్పించాలని, భువనగిరి మున్సిపల్ కమీషనర్ పరీక్షా కేంద్రాలలో తాగునీటి సౌకర్యం, పారిశుధ్య సౌకర్యం కల్పించాలని, ట్రెజరీ అధికారి స్ట్రాంగ్ రూములో పరీక్ష మెటీరియల్ భద్రపరచాలని, అలాగే పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, ఛీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లకు పరీక్ష నిర్వహణపై తగిన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్. వెంకట రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, ఎస్.డి.సి. నాగలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, ఆర్టీసి డిఎం శ్రీనివాసగౌడ్, ట్రాన్స్పోర్టు అధికారి రఘుబాబు, విద్యుత్ శాఖ ఎడిఇ సత్యప్రకాశ్, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మోహన్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, విద్యా శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

### – మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



**హుజూర్‌నగర్ ,సెప్టెంబర్4,మనంన్యూస్ః**
పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతని, ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపల్ పరిధిలోని పబ్లిక్‌క్లబ్ వెనుక డెంగ్యూ కేసు నమోదు కావడంతో మున్సిపల్, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి డ్రైడే, దోమల లార్వాల నిర్మూలనకు డై ఫ్లూ బెంజిరన్ స్ప్రే చేయించడం జరిగింది.అనంతరం పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ప్రజలు సీజనల్‌గా వచ్చే వ్యాధుల నుండి రక్షించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఏఎన్ఎం లలిత, ఆశవర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలిః అధనపు కలెక్టర్



**సూర్యాపేట సెప్టెంబర్ 04 మనం ప్రతినిధిః**
జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చే ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... వివిధ సమస్యలపై తమకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు ఆర్జీలను అందజేస్తారని, దీనిని అర్హతమేరకు పరిశీలించి పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలో సంపద వనాలపై ఎంపిడిఓలతో ఇరిగేషన్ ల్యాండ్స్ నందు బ్లాకుల వారిగా సమీక్షించారు. మండలాల వారిగా పూర్తి అయినవి, అలాగే ఇంకా ఎన్ని బ్లాకులలో మొక్కలను నాటాలో అడిగి తెలుసుకున్నారు. ప్లాంటేషన్ పూర్తైన చోట ఫినిషింగ్ ఏర్పాటు చెయ్యని వాటి మొక్కల వివరాలు అందించాలని తెలిపారు. మొక్కలు తక్కువ ఉన్న చోట అటవిశాఖ నుండి తీసుకుని అన్ని చోట్ల నాటాలని, దీంతో పాటుగా నేడు నిర్వహించే గురుపుజోత్సవం ఉదయం 8 గంటలకు కార్యక్రమం ఉన్నందున అధికారులు సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొంటారని అన్నారు. అనంతరం అన్ని శాఖల వారిగా కలెక్టర్‌తో కలిసి అభివృద్ధి సంక్షేమ పథకాల పై సమీక్షసమావేశం నిర్వహించనున్నట్లు, ఆయా శాఖల అధికారులు పూర్తిస్థాయిలో నివేధికతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ నుండి అందించే గొర్రెల యూనిట్లు, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళిత బంధు పథకంపై సమీక్షించారు. బీసి సంక్షేమం ద్వారా కుల చేతి వృత్తుల వారికి ఇప్పటివరకు అందించిన రూ. లక్ష ఆర్థిక సాయం కోదాడ, హుజుర్‌నగర్‌లకు సంబంధించి వివారలను వెబ్ సైట్లో నమోదు చేయాలని, దీంతో పాటు తుంగతుర్తి, సూర్యాపేటలోని లబ్ధిదారుల వివరాలు కూడా డాటా ఏంట్రీతో నమోదు చేయాలని సూచించారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి 20, ఇతర శాఖల 5 ధరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, పిడి కిరణ్, ఏడిఏ రామారావునాయక్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ వెంకటేశ్, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అవినీతి పరుల తాట తీస్తే మంచిది: సంకినేని




**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 04 మనం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి, పేట నియోజకవర్గ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం బహిరంగంగా తన పార్టీలో ఎవరైనా తప్పు, రౌడీఇజం చేస్తే తాట తీస్తానని హెచ్చారించారని, అవినీతి చేస్తు పార్టీలో ఇంకా కొనసాగుతున్న నాయకులను ఎంతమందికి తాట తీశారో సమాధానం చెప్పాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు సవాలు విసిరారు. సోమవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... గత కొన్ని రోజులుగా పత్రికలు, సోషల్‌మీడియ మాధ్యామాలలో మంత్రి ఓ నాయకుని గురించి చెబుతూ ఆయనను విమర్శిస్తు వస్తున్నారని, బాధితులతో కేసులు పెట్టిస్తున్నారని, గడిచిన 9 ఏండ్లుగా తనతో ఉన్నప్పుడు ఆ నాయకుడు చేసిన అక్రమాలు, అవినీతి మంత్రికి కనబడలేదా అని ప్రశ్నించారు. ఒక బిసి నాయకుడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పడంతో అది జీర్ణించుకోలేని మంత్రి జగదీష్‌రెడ్డి అక్రమంగా కేసులను తెరమీదకు తీసుకోచ్చాడని, బాధితులను ఒకే రోజు 70 పైగా కేసులు పెట్టేందుకు వ్యూహం రచించారని, దీనికి పోలీసుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని పేర్కోన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఒకే రోజు ఇన్ని కేసులు ఒక వ్యక్తి మీదపెట్టడం హస్యస్పదమన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలోని దండు పాళ్యం ముఠానే ఇప్పుడు మంత్రి వద్దనే ఉన్నారని, ఆ బడి పాఠాలే ఇక్కడ చదువుతున్నారని, దీనిని గుర్తించని మంత్రి వారి ఆగడాలకు వత్తాసు పలుకుతు, ఓట్లే లక్ష్యంగా గుమ్మున ఉండిపోయారని విమర్శించారు. దమ్ముంటే మంత్రి గుంటకండ్ల తన బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నియోజకవర్గంలో ఎంతో మంది భూ వివాద కేసులు ఇతర కేసులలో ఉన్నారని, వారిని ఎందుకు ఉపేక్షిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు. బాలెంలకు చెందిన భూ వివాదం కేసు విషయంలో మంత్రికి సన్నిహితుడని చెప్పుకునే వ్యక్తులే కబ్జా చేసి దళితుడైన ముప్పిడి సుధాకర్ బాధితుడిపై అక్రమ కేసులను బనాయించి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తువస్తున్నారని, అంతేకాకుండా సాక్షాత్తు హైకోర్టు బాధితుడికి ఆ రెండు ఎకరాల భూమిపై క్లీన్ చీట్ ఇచ్చిన, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి శర్మ, మంత్రి అనుచరుడు కటికం శ్రీనివాస్‌గౌడ్‌లు పోలీసులను అడ్డంపెట్టుకుని బాధితుడు ముప్పిడి సుధాకర్‌ను తన భూమిలో సాగు చేయనీయకుండా దౌర్జన్యానికి దిగుతున్నారని దీనిని మంత్రి గుంటకండ్ల ఎందుకు ఉపేక్షిస్తున్నాడో ఆయనకే తెలియాలని అన్నారు. అనంతరం ఎమ్మార్పిఎస్ నాయకులు త్వరలో జరుగనున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తప్పక తెలియజేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తుక్కాని మన్మథరెడ్డి, పోలగాని ధనుంజయ్‌గౌడ్, నర్సింహ, లక్ష్మణ్‌రావు, అప్పిరెడ్డి, శివ, కార్తిక్‌రెడ్డి, రఫీ, శశీధర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించాలి



**తిరుమలగిరి సెప్టెంబర్ 04 మనం న్యూస్:** స్వర్ణకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కరుణారెడ్డికి సోమవారం స్వర్ణకారుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్వచ్ఛందంగా బంగారు దుకాణాలను బంద్ చేశామని, ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించి జీవో నెం: 2702 ను అమలు చేయాలని అందులోని లోపాలను సవరించి పోలీసుల వేదింపులను ఆరికట్టాలని విన్నవించారు. పుస్తేలు, మెట్టెలు, ప్రధాన ఉంగరం వంటివి స్వర్ణకారులే చేయాలని, దుకాణంలో విక్రయించకూడదని తెలిపారు. ప్రతి స్వర్ణకారుని కుటుంబానికి రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా, పెన్షన్, బీమా సౌకర్యం వంటివి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యాక్షుడు కందుకూరి కాంతయ్య చారి, శ్రీనివాస చారి, నర్సింహచారి, యాదగిరి, లక్ష్మణచారి, శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.సూర్యాపేటలో తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని వాణిజ్య భవన్‌లో స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కొరకు ఒక్కరోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులు మాట్లాడుతూ...... ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతో చేతి వృత్తులకు మళ్లి మంచిరోజులు వస్తాయని భావించామని, రాష్ట్రం ఏర్పాటు చేసేందుకు విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులు ముఖ్యభూమికను పోషించారని, ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో ఆ సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి, ప్రధానకార్యదర్శి వెంకటస్వామి, కోశాధికారి గొట్టిముక్కల చెంద్రశేఖర్, తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం

**--తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్**



**మోత్కూరు, సెప్టెంబర్ 4(మనం న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎస్ యూటీఎఫ్, పీఆర్ టీయూటీఎస్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శారద క్లినిక్ ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. రక్తదానంపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని, రక్తదానం చేయడంలో యువత ముందుండాలన్నారు. ఈ సందర్భంగా 35 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మి నర్సింహారెడ్డి, రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, టీఎస్ యూటీఎఫ్, పీఆర్ టీయూటీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శులు మెతుకు సైదులు, ధర్మారపు వెంకటయ్య, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎన్.చారి, చేపూరి అనిల్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఓ.సత్యనాథ్, మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ఎం. వెంకట్ రెడ్డి, కార్యదర్శి బుస్స రవి, గుండు ప్రసాద్, టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ టీఎస్ నాయకులు ఎ.వెంకటాచారి, కె.మమత, సత్తయ్య, మల్లేశం, టి.ఉప్పలయ్య, కరుణాకర్, గాదె వెంకటేశ్వర్లు, ఎ.సుధీర్ రెడ్డి, గంధం శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, ఎస్.భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కంటెగోడ





**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 04 మనం న్యూస్:** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కార్యాల యానికి ఎదురుగా ఉన్న రెండు షెడ్ల కంటె గోడలు ప్రమాదకరంగా మారాయి. ఏ క్షణంలోనైన దానికి ఉన్న ఇనుప కండీలు తెగి కిందపడే స్థితిలో ఉన్నాయి. చాలా కాలం నుండి కంటె గోడలు అలాగే ఉన్నా మార్కెట్ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు రైతులు ఎక్కువ సంఖ్యలో లేకపోయిన, కొంతకాలం తర్వాత అధిక సంఖ్యలో రైతులు తాము పండించిన పంటను విక్రయించేందుకు ఇక్కడకు వచ్చే అవకాశంలేకపోలేదు. ఈలోపుగానే అధికారులు ప్రమాదకరంగా మారిన కంటె గోడలను పూర్తిగా మరమ్మత్తులు చేయాలని మార్కెట్ వచ్చిన కొందరు రైతులు కోరుతున్నారు. ఇదే కాకుండా మార్కెట్ లో పరిశుభ్రత లోపించింది. సోమవారం షెడ్ల వద్ద చెత్త పేరుకుపోయి అపరిశుభ్రంగా దర్శనమిస్తుంది. మార్కెట్‌ను శుభ్రంగా ఉంచేందుకు రూ. వేలు ఖర్చు చేస్తున్న ఆదిశగా శుభ్రతను పాటించడంలేదని అర్థం అవుతుంది. ఇకనైన అధికారులు రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదు




**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 04 మనం న్యూస్:** తనపై బిజెపికి చెందిన రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ కటికం శ్రీనివాస్‌గౌడ్ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సంకినేని వరుణ్ నేనేదో భూ కబ్జాకు పాల్పడ్డానని ప్రసారమాద్యామాలలో విమర్శలకు పాల్పడుతున్నాడని, దీనిపై ఏలాంటి విచారణకైనా తాను సిద్దంగా ఉన్నానని సవాలు విసిరారు. దమ్ముంటే ఈ క్షణం ఇక్కడికి వచ్చి తన అక్రమాలను నిరుపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గండూరి కృపాకర్, నాగిరెడ్డి, లింగంపల్లి శ్రీను, వేణుధర్ తదితరులు పాల్గోన్నారు.

## సిసిరోడ్ల పనులను ప్రారంభించిన వైస్ చైర్మన్



**తిరుమలగిరి సెప్టెంబర్ 04 మనం న్యూస్:** పట్టణంలోని 14వ వార్డులో సిసి రోడ్ల పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ మహేశ్వరం సందీప్, నాయకులు యాదగిరి, దాసు, గోపాల్ దాస్, మల్లేష్, విగ్నేష్, సునిల్, వెంకన్న, నవీన్, పాల్గోన్నారు.

# వైద్యులను బ్లాక్ మెయిల్ చేయడం సరికాదు

## ..ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత

**నల్గొండ, సెప్టెంబర్ 4 (మనం న్యూస్) :** నిరంతరం సమాజ సేవ చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్న వైద్యులను మానసికంగా వేధించి బ్లాక్ మెయిల్ చేయడం సరికాదని ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత హెచ్చరించారు.సోమవారం జిల్లా కేంద్రంలోనిఐఎంఏ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల జరిగిన ఓ ట్రీట్మెంట్ విషయంలో కొంతమంది డాక్టర్ విటల్ బాబును మానసికంగా కుంగదీసే చర్యలకు పాల్పడుతూ వైద్య సేవలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని దీంతోనే బాలిక మృతి చెందినట్లు ఆరోపించడం తగదన్నారు. ఆస్పత్రిలో చేరిన 24 గంటల లోపే డాక్టర్ విటల్ బాబు ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు రెఫర్ చేశారని హైదరాబాదులో హాస్పిటల్ లో ఐదు రోజులు వైద్య సేవలు తీసుకున్న తర్వాత ఆ బాలిక చనిపోయిందని నల్లగొండలోనే వైద్యుల నిర్లక్ష్యం ఉంటే ఐదు రోజులు ఎలా బతికేదని ప్రశ్నించారు.హైదరాబాద్లోని యశోద ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించిన వైద్యులు గుండెలో రంధ్రం ఉండడంతో పాటు ఎస్ఎల్ఈ ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. బాధితులు ఇప్పటికే పోలీస్ ఫిర్యాదు చేశారని ఈ విషయంపై విచారణ జరుగుతుందని డాక్టర్ తప్పిదం ఉంటే మెడికల్ బోర్డు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం చట్టపరంగా ఆయనపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా నిరంతరం ఆయనను వేధింపులకు గురిచేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైద్యులపై ఇదేవిధంగా వేధింపులకు గురి చేస్తే భవిష్యత్తులో నల్గొండ పట్టణముతో పాటు జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా తమ కార్యచరణ ఉంటుందని హెచ్చరించారు. డాక్టర్ విటల్ బాబు మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ఎలాంటి నిర్లక్ష్యం జరగలేదని ఆ బాలికకు తీవ్ర అనారోగ్యం ఉండడంతో పాటు ప్లేట్లెట్స్ తగ్గడం ఇతర అనారోగ్య సమస్యలు ఉండడంతోనే హైదరాబాద్ కు రిఫర్ చేశామని పేర్కొన్నారు. స్కిన్ స్పెషలిస్ట్ తో పాటు పిల్లల డాక్టర్లు కూడా సంప్రదించి వైద్యం అందించామని వైద్యంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగలేదన్నారు. ప్లేట్లెట్స్ కౌంట్ తగ్గడంతో ఓ నెగెటివ్ బ్లడ్ కావడంతో ఇక్కడ ఆ బ్లడ్ దొరకక ఇబ్బందులు ఉంటాయని హైదరాబాద్ కు వెళ్లాలని సూచించామని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఐఎంఎ జిల్లా కార్యదర్శి డాక్టర్ గౌరీ శ్రీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్లు పుల్లారావు, జిల్లా నాయకులు శోభారాణి, లీలావతి, అనిత రాణి, శ్రీనివాస్, రాజేశ్వరి, శ్రీకాంత్ వర్మ, శశాంక్, వెంకటకృష్ణ, రవిశంకర్, శ్రీకాంత్, దైవాదీనం తదితరులు ఉన్నారు.



# బిజెపి టికెట్ కోసం దరఖాస్తు అందజేసిన శేపూరి రవీందర్

**చిట్యాల, సెప్టెంబర్ 4(మనం న్యూస్ ):** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని తన రాజకీయ అనుభవ పత్రాన్ని సమర్పించారు.గతంలో ఎంపిటిసి, జడ్పిటిసి గాను, ప్రస్తుతం చిట్యాల మున్సిపాలిటీ1వ వార్డు కౌన్సిలర్ గా కొనసాగుతున్నానని తెలుపుతూ, వచ్చే శాసనసభ ఎన్నికలలో నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటంచాలని కోరారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్టేట్ పార్టీ ఆఫీస్ సెక్రటరీ దాసరి మల్లేశం గారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ గారు నకిరేకల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు అందజేశారు. బీజేపీ పార్టీ అబివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, నకిరేకల్ పట్టణ అధ్యక్షులు కురెల్ల శ్రీను,పల్సా శ్రీను, నకరేకల్ ,కేతేపల్లి మండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ గోపి లు పాల్గొన్నారు. బీజేపీ జిల్లా సీనియర్ సిటిజన్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్ రావు, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ, ఎస్సీ మోర్చ నియోజక వర్గ కన్వీనర్ కోరబోయిన లింగ స్వామి, కిసాన్ మోర్చ నియోజక వర్గ కన్వీనర్ జిట్టా కృష్ణ, భువనగిరి యాదాద్రి జిల్లా ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, కోళ్ల స్వామి, పల్లె వెంకన్న, ప్రధాన కార్యదర్శి లు గంజి గోవర్ధన్, తరాల శ్రీనివాస్,మండల సహా ఇంఛార్జి లు చికీలంమెట్ల అశోక్, జయారపు రామకృష్ణ , సీనియర్ నాయకులు ముడుసు బిక్షపతి, చెరుకు లింగాస్వామి, పబ్బు వెంకన్న, సిగ స్వామి,రావుల వెంకన్న, దినేష్ లు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉత్తర్వుల చెక్కుల పంపిణీ



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు నెలవారి ఫించన్ రూ.4,116 రూపాయలు పెంచిన సందర్భంగా ఆలేరు లోని వైయస్సార్ గార్డెన్లో సోమవారం జరిగిన సమావేశానికి ఆలేరు శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై నియోజకవర్గ లబ్ధిదారులకు ఉత్తర్వుల చెక్కులు దివ్యాంగులకు అందజేశారు. అదే విధంగా ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామానికి చెందిన బుర్ర మధుకు ఉత్తర్వుల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ సింగారం ఎంపిటిసి సత్యనారాయణ, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ వార్షికోత్సవం

## -- కేక్ కట్ చేసిన సంఘం జిల్లా అధ్యక్షులు సింగం వెంకటరమణ

**నల్గొండ, సెప్టెంబర్ 4( మనం న్యూస్):** తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ 8 వ వార్షికోత్సవ సందర్భంగా నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖ్కఒఅ జిల్లా అధ్యక్షులు సింగం వెంకటరమణ,, ప్రధాన కార్యదర్శి కంది వేణుగోపాల్, ఉపాధ్యక్షులు ముచ్చర్ల విజయకుమార్,, ఖ ఆకాష్ కోశాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి నగర భాస్కర్, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, కారింగు వెంకటేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు



# వ్యాపార వేత్త మహబూబ్ అలీని స్ఫూర్తి గా తీసుకోవాలి..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 04 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రానికి చెందిన ప్రమఖ వ్యాపార వేత్త మహబూబ్ అలీని స్ఫూర్తిగా తీసుకొని పారిశ్రామిక వేత్తలు, ఇతర ఆర్థికంగా ఉన్న వారు పేద వర్గాలకు సాయం చేయాలని మిర్యాలగూడ కార్పెంటర్స్ యూనియన్ అద్యక్షులు దేవులపల్లి అశోక్ అన్నారు. ఓ పేద ఇంటి యువతి పెళ్లి అవసరాల నిమిత్తం వ్యాపార వేత్త మహబూబ్ అలీని సంప్రదించగా వారు రూ.10 వేల విలువైన బెడ్ బహూకరించారన్నారు. ఆర్థికంగా ఎదిగిన వారంతా ఆపదలో ఆదుకుంటే పేద వర్గాలకు భరోసాగ ఉంటుందన్నారు. ఆ పేద యువతి పెళ్లికి తాము బాధ్యతగా సాయం చేస్తుండగా సదరు వ్యాపారి ఆర్థిక చేయూత అందించారన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు.



# అక్రమ ఇసుక ట్రాక్టర్ల సీజ్..



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 4 మనం న్యూస్:** అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు స్థానిక సీఐ బీసన్న, ఎస్సు సంపత్ గౌడ్ తెలిపారు. హాలియా మండలం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి సంబంధిత డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్టు సాగర్ సిఐ బీసన్న తెలిపారు. అదేవిధంగా పట్టుకున్న రెండు ట్రాక్టర్లలో ఒక డ్రైవర్ మైనర్ అని తేలడంతో అతనిపై కూడా కేసు నమోదు చేసినట్టు తెలిపారు.ఎవరైనా మైనర్లకు వాహనాలు నడిపినట్లు అయితే వాహనదారులపై తల్లిదండ్రులపై, కేసు నమోదు చేస్తామని సి ఐ అన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**చిట్యాల, సెప్టెంబర్ 4(మనం న్యూస్ ):** చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో నేత కార్మికుల కోసం చేనేత మిత్ర పథకాన్ని సరళీకరణ చేసినందున చేనేత కార్మికుల తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి మరియు తెలంగాణ చేనేత శాఖామంత్రి కలవకుండా తారక రామారావు కి ఏపూరి గ్రామంలో పాలాభిషేకం చేయడం జరిగింది. చేనేత కార్మిక వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి ఇలాంటి పథకం ఏ ప్రభుత్వాలు అమలు చేయలేదు ఈ పథకం నేత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుంది . ఈ పథకంలో చేనేత కార్మికునికి 2000 రూపాయలు చేనేత సహాయకురాలికి 500 రూపాయలు గవర్నమెంట్ ఇవ్వనైనది. కావునఈ పథకం చేనేత కార్మికులకు చేసినందున ఈ గవర్నమెంట్ కు చేనేత కార్మికులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారు అని . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి తాటి బాలకృష్ణ, కోశాధికారి తాటి శ్యాంసుందర్, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ తాటి మానస, సంఘం మాజీ కార్యదర్శి తాటి శంకరయ్య, తాటి బలరాం, సంఘం డైరెక్టర్ తాటి వెంకటేశం, పున్న సతీష్, తాటి నరసింహ, వాలుగొండ రమేష్ పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరతలేకుండా సరఫరా చేస్తాం

**ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 04 మనం న్యూస్:** రైతులకు యూరియాను ఏలాంటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు సరఫరా చేస్తామని డీఏఓ రామారావు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నెమ్మికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పంటలకు అవసరమైన ఎరువులను సహకార సంఘాల ద్వారా అన్నదాతలకు అందజేయడం జరుగుతుందని నెమ్మికల్ గ్రామ సహకార సంఘంలో 444 బస్తాల యూరియాను రైతులకు ఇవ్వడం జరిగిందని, ఎన్డి సిఎంఎస్ పాత సూర్యాపేట నందు 296 బస్తాల యూరియ కూడా రైతులకు అందజేశామని, ఏపూర్లో 333 బస్తాలను అందుబాటులో ఉంచామని పేర్కోన్నారు. అన్నదాతలకు ఏలాంటి కొరతరాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని, రైతులు బయోమెట్రిక్ ద్వారా యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఓ దివ్య, సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.



# కార్యకర్తలకు అండగా ఉంటా

–టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

**నకిరేకల్,సెప్టెంబర్ 04,(మనం న్యూస్)**:పార్టీలో పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కుంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్నానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య అన్నారు.నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు సోమవారం ఆర్థిక సహాయం అందించారు.యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆవుల వేణు వివాహం కోసం రూ.50వేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైబెల్లీ కుమారుడు నసీర్ చదువుకోసం రూ.10వేలు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మజీద్ కుమారుడు రెహ్మాన్ చదువుకోసం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ... 2009 నుంచి నకిరేకల్ నియోజవకర్గంలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ లింగాల



వెంకన్న, డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కర్ణాకర్ రెడ్డి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, మాజిద్, కందికంటి నాగబాబు, మాచర్ల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## గద్దర్ యాది సభ కరపత్రికను ఆవిష్కరించిన కొండేటి



**నకిరేకల్,సెప్టెంబర్ 04,(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గం, తుంగుతర్తి నియోజకవర్గాల ప్రజల ఆధ్వర్యంలో ఈ నెల 09 తేదీన నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే గద్దరన్నయాది సభకోసం ప్రత్యేక ఆహ్వానం అందుకుని, కరపత్రాన్ని ఆవిష్కరించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గం ఇన్చార్జి కొండేటి మల్లయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కర్ణాకర్ రెడ్డి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, మాజిద్, గద్దరన్న యాది సభ కార్యవర్గ సభ్యులు దేవరకొండ మస్తాన్, శానాల రవిందర్ రెడ్డి, యూత్ నాయకులు ఆవుల వేణు, చర్లపల్లి మనోజ్ గౌడ్, కందికంటి నాగబాబు, మాచర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన

**మోత్కూరు, సెప్టెంబర్ 4(మనం న్యూస్) :** మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా నిధులు మంజూరు చేయిస్తున్నట్టు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.4కోట్లతో నిర్మించనున్న మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి, రూ.4 కోట్లతో చేపట్టనున్న డబుల్ బీటీ రోడ్డు విస్తరణ పనులకు, రూ.2 కోట్లతో నిర్మించనున్న దోబీఘాట్ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 19 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం గ్రేడ్– 4 కార్యదర్శులుగా మారుస్తూ ఇచ్చిన ఉత్తర్వు కాపీలను అందజేశారు. మండలంలోని పాటిమట్లలో రూ.18 లక్షలతో నిర్మించే మిషన్ భగీరథ ట్యాంక్, పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘరెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మి నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మి మారయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బి. వెంకటయ్య, కౌన్సిలర్లు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, పురుగుల వెంకన్న, గుర్రం కవితలక్ష్మి నర్సింహారెడ్డి, కారుపోతుల శిరీషశ్రీనివాస్, లెంకల సుజాతవేణు, మలిపెద్ది రజితరాంరెడ్డి, వనం స్వామి, దబ్బెటి విజయరమేష్, కూరెళ్ల కుమారస్వామి, కోఆప్షన్ మెంబర్లు గనగాని నర్సింహ, ఎండి.అబ్దుల్ నబీ, ఎండి. షాహిన్ సుల్తానా, కమిషనర్ సి.శ్రీకాంత్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, డీపీవో సునంద, డీఎల్ పీవో యాదయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహర,



ఏఈ సురేష్, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, సర్పంచ్ మల్లేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, ప్రధానకార్యదర్శులు గిరగాని శ్రీనివాస్, గజ్జి మల్లేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, మర్రి అనిల్ కుమార్,బయ్యాని పిచ్చయ్య, కందుల విక్రాంత్, మల్లం అనిత, దబ్బెటి శైలజ, కట్టా ఇంద్రాజ్యోతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్లను కలిసిన బీబీనగర్ గౌడ సంఘం నాయకులు



**బీబీనగర్: సెప్టెంబర్04, (మనం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పంజాల సత్తయ్య గౌడ్, నాయకులు పంజాల వెంకటయ్య గౌడ్, పంజాల సత్యనారాయణ గౌడ్, పంజాల ఆంజనేయులు గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల లాలయ్య గౌడ్, పంజాల ప్రసాద్ గౌడ్, పంజాల ఈశ్వర్ గౌడ్, రాగీరు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రెవెన్యూ డివిజన్ గా చండూర్.

**మునుగోడు సెప్టెంబర్ 04(మనం న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల సందర్భముగా గౌరవ శ్రీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఇచ్చిన హామీలో భాగముగా నూతన రెవిన్యూ డివిజన్ గా చండూర్ ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం.మంత్రివర్యులు కేటీఆర్ గారికి, మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారికి ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 4(మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో ముత్తినేని మనమ్మ, అనారోగ్య కారణంగా మృతి చెందిటం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గొంగిడి ఫౌండేషన్ చైర్మన్ మరియు డిసిసిబి చైర్మన్ మరియు టేస్కబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల నగదును సోమవారం గ్రామ గ్రామశాఖ మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, కుసుమనేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొత్తపెల్లి కృష్ణమూర్తి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, వార్డ్ మెంబర్లు గజ్జెల్లి పరశురాములు, ఆకుల వెంకయ్య, కొత్తపెల్లి నరసయ్య, ఆకుల అంజయ్య, అల్లం శెట్టి రామచంద్రు, ఎండి రఫిక్, కొత్త పెల్లి కృష్ణమూర్తి, సుబ్బులు నరేష్, ఆలంశెట్టి వెంకటేష్,గజ్జెల్లి ఎల్లయ్య, గజ్జెల్లి స్వామి, గజ్జెల్లి చెంద్రయ్య, ఆలంశెట్టి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) కొరటికల్ గ్రామంలోనీ చామకుర ఆగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందింది. సోమవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బూత్ అద్యక్షులు పల్లపు విజయ్, కొల సోమేష్, శక్తి కేంద్రం ఇంఛార్జి గాడిపల్లి ఉదయ్ కుమార్లు మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చామకూర



నారాయణ, చామకూర శ్రీను, బీజేపి నాయకులు కట్టెకొల భాస్కర్, మోటే సాయి కుమార్, చిన్నం హరీష్, పబ్బతి సందీప్, పబ్బతి ఉదయ్ కిరణ్, ముప్పిడి అశోక్, చిన్నం మణికంఠ పాల్గొన్నారు.

# పలు దేవాలయాల భూమి పూజలో పాల్గొన్న గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్

**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** ఆత్మకూర్(ఎం) మండలం రాయిపెల్లి గ్రామంలో గౌడ జాతి రక్షకులు, తాటి ఈత వన రక్షకులు శ్రీశ్రీశ్రీ కంతమహేశ్వర స్వామి సురమాంబ దేవి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవాలయ నిర్మాణం దాదాపు 50 లక్షల రూపాయల తోటి గుడి నిర్మాణం చేయదలచుకోవడం చాలా గొప్ప విషయమని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ తెలిపారు. సోమవారం దేవాలయ నిర్మాణానికి



భూమి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ ముద్దసాని ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కోరే బిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, పరకాల నర్సయ్య గౌడ్ పంజాల సుమతి శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్, ఐల కృష్ణ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు ముద్దసాని సిద్ధులు, కోర్కుప్పల నరేష్, పంజాల సత్తయ్య, పంజాల రామకృష్ణ, నాతి బిక్షపతి, పరకాల అంజయ్య, గాజుల వెంకటేష్, ముదసాని చిన్న మల్లయ్య, శ్రీను, సుధాగాని సత్తయ్య, గాజుల కిష్టయ్యసిద్ధులు, గాజుల సిద్ధిరాములు, రాయిపల్లి గౌడ సంఘం సభ్యులు నాయకులు, ఆలయ పూజారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**చండూరు, సెప్టెంబర్ 4 (మనం న్యూస్ ):** తెలంగాణమధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. సోమవారం చండూర్ తహసిల్దార్ కార్యాలయంముందు ధర్నా నిర్వహించి,అనంతరం చండూరు తహసిల్దార్ కువినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన పథకం కార్మికులకుపెంచిన వేతనాలు చెల్లింపుకుబడ్జెట్ విడుదల చేసివేతనాలు చెల్లించాలనివారు అన్నారు.పెండింగ్ బిల్లులు,కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాల నివారు అన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ మధ్యాహ్న భోజనకార్మికుల సంఘంమండల అధ్యక్షులుగంజి కృష్ణయ్య,మండల కార్యదర్శిముత్త వాణి,ఉపాధ్యక్షులుకట్ట యాదమ్మ,పల్లె కవిత,సీత యాదమ్మ,సీతా కమలమ్మ,పోలే మహేశ్వరి,మంగమ్మ,మరియమ్మ,జయమ్మ,సుజాత,ఇరిగి యాదమ్మ,రోజా, జయమ్మ, సుగుణమ్మ, రాధిక,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,సెప్టెంబర్4,మనంన్యూస్:** ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలందిస్తూ వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా మైనార్టీ బంధు పథకం ద్వారా 100సబ్సిడీతో కూడిన రూ. లక్ష రూపాయల చెక్కులను అర్హులైన ముస్లీం మైనార్టీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముస్లీంలు సామాజిక ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా వారి జీవితాలలో వెలుగు నింపేందుకు సీఎం కేసీఆర్ నిరుపేద ముస్లీంలకు సబ్సిడీ రుణాలు, మైనార్టీ బంధు, మైనార్టీ గురుకుల పాఠశాల ఏర్పాటు, విదేశాలలో విద్య చదివే వారికి ఉపకార వేతనాలు, షాదీముబారక్ వంటి పథకాలతో పాటు మసీద్‌లు, షాదీఖానాలు, ఖబరాస్తాన్ నిర్మాణాకి నిధులు కేటాయింపు, మౌజన్ ఇమాంమ్‌లకు వేతనాలు పెంచడమే కాకుండా ప్రతి రంజాన్ మాసంలో తోఫా, ఇఫ్తార్ విందులు అందించామన్నారు. గతంలో ముస్లింలను ఓటు బ్యాంకుగా అనేక పార్టీలు వాడుకున్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం వారి జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు, ముస్లీం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 10,11 తేదిల్లో ముత్యాలమ్మ జాతర



**హుజూర్‌నగర్,సెప్టెంబర్4,మనంన్యూస్:** హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఈనెల 10,11తేదిల్లో జరపాలని సోమవారం జరిగిన ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీ నిర్ణయించింది. సోమవారం జరిగిన ముత్యాలమ్మ జాతర ఉత్సవకమిటీ సమావేశంలో ఈనెల 7 గురువారం పట్టణంలో సల్లకుండ ఎత్తే కార్యక్రమం ద్వారా జాతర ప్రారంభమై 10న ఆదివారం పెద్దముత్యాలమ్మ తల్లికి,11న సోమవారం చిన్నముత్యాలమ్మ తల్లికి, 14న గురువారం కనకదుర్గమ్మ అమ్మవారికి ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. పట్టణ ప్రజలందరూ అమ్మవార్లకు బోనాలు, మొక్కులు చెల్లించి జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర ఉత్సవకమిటీ సభ్యులు, కులపెద్దలు పాల్గొన్నారు.

# గుడిపాటి లక్ష్మీనరసింహను పరామర్శించిన వేముల వీరేశం



**చిట్యాల,**
**సెప్టెంబర్ 4(మనం న్యూస్ ):**
చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో నకిరేకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం ఇటీవల గుడిపాటి లక్ష్మీ నర్సింహా తండ్రి గుడిపాటి ముత్యాలు మరణించడంతో వారి నివాసంకి వెళ్లి చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహా ని మరియు వారి కుటుంబ సభ్యులను పరమశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం సీనియర్ నాయకులు అద్దెల లింగారెడ్డి , కాటం వెంకటేశం, కొండ కింది వెంకటరెడ్డి , గుత్తా సతీష్ రెడ్డి ,గుత్తా యాదగిరిరెడ్డి , కొండ రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగార్జున యాదగిరి,ఎలికట్టే గ్రామ ఉపసర్పంచ్ సాగర్ల యాదయ్య,ఎలికట్టే గ్రామ మాజీ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య,వార్డ్ నెంబర్లు ఉయ్యాల పెంటయ్య , కొండ వెంకన్న,పోలవరం రాములు , కొండ సత్తయ్య , జెలాల నరసింహ , కొండ గురువయ్య ,ఐతరాజు సైదులు , గుడిపాటి రాము, చిట్యాల మాజీ ఎంపిటిసి ఎద్దుల పూరి కృష్ణ, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య, నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్‌నేరాల పై అవగాహన సదస్సు



**గరిడేపల్లి,సెప్టెంబర్4,మనంన్యూస్:** మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో సోమవారం జరిగిన ప్రధానమంత్రి డిజిటల్ సాక్షరత అభియాన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొని షీ టీమ్స్, సైబర్‌నేరాల పట్ల విద్యార్థులకు అవగాహణ కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతికతను ఆధారంగా చేసుకుని నేరాలు జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100డైల్ గురించి, సోషల్ మీడియా,ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, భరోసా సెంటర్ గురించి, టోల్‌ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలు, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా కళాశాల విద్యార్థిని, విద్యార్థినీలకు అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్, ఉపాధ్యాయులు రాము, జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఎడమకాలువకు సాగునీటిని విడుదల చేయాలని




**హుజూర్‌నగర్,సెప్టెంబర్4,మనంన్యూస్:** నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ సీపీఐ, రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.... సాగర్ అయకట్టు పరిధిలో బోర్లు, బావుల క్రింద వేసుకున్న పంటపొలాలు ఎండిపోతున్నాయని త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే స్పందించి ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని కోరారు. గతంలో 510అడుగుల నీరు ఉన్నప్పుడు సాగునీటిని విడుదల చేశారని ప్రస్తుతం 530అడుగులున్న త్రాగునీటి అవసరాలకు సైతం నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాలలో 70శాతం బోర్లు, బావులు క్రింద నాట్లు వేస్తున్నారని సాగునీరు విడుదల చేయకపోవడం వలన పొలాలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని తక్షణమే సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి సాగు, త్రాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, మామిడి నర్సయ్య, గుండెబోయిన వెంకన్న, సాముల రమాదేవి, జక్కుల రమణలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలి




**మఠంపల్లి,సెప్టెంబర్4,మనంన్యూస్:** మధ్యాహ్న భోజన పథకం క్రింద పనిచేస్తున్న కార్మికులకు వేత నాలు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రన్‌మీయా మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్నభోజనం అందించే కార్యక్రమంలో భాగస్వాములైన కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శాంతకుమారి, ధనమ్మ, గోవిందప్ప, పుష్ప, సాలమ్మ, రాధమ్మ, మంగమ్మ, లత, రాజ్యలక్ష్మీ, సైదమ్మ, కమలమ్మ, పద్మ, లచ్చిరాంలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, సెప్టెంబర్ 04,(మనం న్యూస్):**
ముదిరాజ్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముదిరాజ్ కులస్థులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 4, (మనం న్యూస్ ):** మండల పరిధిలో ని బాల్నే పల్లి గ్రామపంచాయితీ కి చెందిన రమావత్ బాలు నాయక్ గుండె పోటు తో సోమవారం మరణించినారు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ వారి ఇంటికి చేరుకొని పార్థివ మృత దేహానికి పూల మాలలు వేసి వారి కుంటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దశరథ్ నాయక్ మోతీలాల్ తదితులున్నారు

## రైతులు ప్రత్యామ్నాయ పంటలుగా అపరాలు.
# సాగు చేసుకోవాలి : ఏఓ జి.అర్చన

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 4, (మనం న్యూస్ ):** రైతులు ప్రత్యామ్నాయ పంటలుగా అపరాలు. సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి. అర్చన అన్నారు.సోమవారం మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలను ఆమె పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లో ని వర్షాభావ పరిస్థితులు ఉండడం వలన రైతులు భూమిని ఖాళిగ ఉంచకుండ ప్రత్యామ్నాయ పంటలుగా మినుము, పెసర వంటి స్వల్ప కాలిక అపరాల పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. దీని వలన భూమి సారవంతం అవ్వడంతోపాటు తక్కువ. కాల పరిమితిలో అధిక దిగుబడులు పొంది లాభం చేకూరుతుందని చెప్పారు. మినుము, పెసర విత్తనాలు మండల కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని కావాలసిన రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.. అలాగే పంట రుణమాఫీ పొందిన రైతులు తమ రుణాలను రెనివల్ చేసుకోని నూతనంగా పంట రుణాలను పొందాలని, దీని కొరకు తమ పంట రుణాలు ఖాత కలిగిన బ్యాంకుని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఓ. మహేష్ నాయక్, రావుల నరేష్, రైతులు పెద్దింటి ఏడుకొండలు, కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన 11 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 10, జిల్లా పంచాయతీ అధికారి ఒకటి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కామనేని హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 4, (మనం న్యూస్ ):** మండల పరిధిలో ని బంగారికుంటతండా గ్రామ పంచాయతీ లో సోమవారం కామనేని హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినారు..ఈ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న వైద్యాధికారులు జనరల్ మరియు ఆర్థో సమస్యలకు సంబంధించిన సమస్యలకు చెకప్ చేసినారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కుర్ర సుజాత, క్రాంతి కృష్ణకాంత్ , కార్యదర్శి రవికుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, రవి, హెల్త్ సిబ్బంది. డాక్టర్ నిఖితఅల్లా(ఎం డీ ), డాక్టర్ అఖిల్ వేఘుత హెల్త్ సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గోన్నారు.

## బంగారి కుంట తండా లో ఘనంగా బొడ్రాయి పండుగ



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 4, (మనం న్యూస్ ):** మండల పరిధిలో ని బంగారికుంట తండ గ్రామపంచాయతీ నందు బొడ్రాయి పండగ ను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుర్ర సుజాత,క్షఖీఇ కుర్ర కాంతి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను పాల్గొని మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంటలు బాగుండాలని అని అన్నారు..ముందుగా డప్పు వాయిద్యాల మధ్య మహిళలు ఆట పాటలతో,బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.₹ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భికారి నాయక్,సీతారామ్ నాయక్, హాతీరాం నాయక్, కరంటోతు రవి, అజ్మీరా శ్రీను కుర్ర శ్రీను, వీరాసింగ్ కరంటోతు రంగా, బాల, హరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలకు అన్నదాతలు హర్షం



**చింతపల్లి సెప్టెంబర్ 4(మనం న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాలలో కుడుస్తున్న భారీ వర్షాలకు అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు పూర్తిగా జలమయంగా తయారవుతున్నాయి. ఏ పొలంలో చూసిన జలంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో వేసిన పత్తి గింజలు మొక్కలుగా ఎదిగి పంట దిగుబడి ఈసారి ఎక్కువ శాతం వచ్చే అవకాశం ఉంటుందని అన్నదాతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అల్పపీడనం మరో రెండు రోజులుగా ఉంటుందని రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అధిక ధరలతో సామాన్యులకు ఇక్కట్లు

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి**

**మోత్కూరు:** పేద ప్రజలు ఏమి కొనలేని విధంగా, అధిక ధరలతో, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మోత్కూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి మాట్లాడుతూ.. .వెంటనే ధరలను తగ్గించాల న్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు కూరెళ్ల నర్సింహ, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, చింతల కృష్ణా రెడ్డి, కందుకూరి నర్సింహ, లెంకల యాదగిరి, గుండు లక్ష్మి, కొంపల్లి గంగయ్య, మెతుకు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 4(మనం న్యూస్):** పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైనా సంగపాక శ్రీరాములు ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు. దగడ్స్ యూత్ సభ్యులు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. దగడ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దగడ్స్ యూత్ సభ్యులు యాట ప్రవీణ్, మల్లేష్, మల్లిఖార్జున, దండు నవీన్, మచ్చగిరి, స్వామి, మౌర్య, వంగపల్లి మచ్చగిరి, సంపత్, ఉదేశ్, భగత్, తేజ, రాజశేఖర్ రెడ్డి, తేజ వినయ్, దుర్గాప్రసాద్, హరికిషన్, శశికుమార్, వేణు, అజ్జుబాయ్, సాయి సందీప్, మధు కిషోర్, జానీ, సాయి, హరికృష్ణ, మణి, హపిజ్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ కు మంత్రి జగదీష్ రెడ్డికి ధన్యవాదాలు

### -- సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కేశవులు

**చండూర్ –సెప్టెంబర్ 4 (మనం న్యూస్ ):** మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా చండూరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తారని హామీ ఇచ్చి ఈరోజు రెవెన్యూ డివిజన్ కోసం గెజిట్ విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, అదేవిధంగా డివిజన్ ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రులు కేటీఆర్ గారికి, హరీష్ రావు గారికి, జగదీష్ రెడ్డి గారికి మరియు గౌరవ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారికి గట్టుప్పల మండలం ప్రజలందరి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు అ భి న ం ద న ల ు తెలియజేస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడమ్ కైలాసం తెలిపారు. అదే విధంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల డివిజన్ పరిధిలోని సమస్యలు తక్కువ సమయంలో డివిజన్ కేంద్రానికి చేరుకొని పరిష్కరించు కోగలుగుతామని తెలిపారు, ప్రజలకు పరిపాలన అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ కే దక్కిందని అన్నారు.



కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శక పాలన అందించిన ఘనత కూడా బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

## బీసీ గురుకులంలో ఓటరు అవగాహన కార్యక్రమం

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ అవగాహన నమోదు కార్యక్రమం. ఈ అవగాహన నమోదు కార్యక్రమంలో పెద్దవూర తహసిల్దార్ పావని సరోజ మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడి విద్యార్థులందరూ తప్పక ఓటు హక్కు కలిగి ఉండాలని ఎవరైతే ఓటు హక్కు కలిగి ఉండి నమోదు చేయించుకునే వారు తప్పక నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఓటు నమోదు కార్యక్రమం ఈనెలాఖరు వరకు అనగా సెప్టెంబర్ నెల మొత్తం ఉంటుందని తెలిపారు




ఎన్.ఎస్.ఎస్.నాగార్జున సాగర్ యూనిట్ అధికారి కృష్ణ ఆధ్వర్యంలోఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ దండా శ్రీనివాస్ రెడ్డి, బాబా, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు.



**చిట్యాల, సెప్టెంబర్ 4(మనం న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 2వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న సుమారు 100 మంది యువకులు.యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే అనుచరులు ఎమ్మెల్యే చిరుమర్తి నాయకత్వంలో పనిచేసేందుకు పార్టీలో చేరినట్లు వెల్లడి. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , వైస్ చైర్మన్ కూరల లింగస్వామి పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో అమరోజు నవీన్ కుమార్, అమరోజు సందీప్, వెంకన్న, జానీ, నందు, వినోద్, దుర్గ ప్రసాద్, నర్సింహా, షేక్ బసురుద్దీన్, మహమ్మద్ అక్బర్, షేక్ బషీర్, మహమ్మద్ ఇబ్రహం, షేక్ ఖాదర్, షేక్ లతీఫ్, ఉన్నారు.